# అవ్యక్తోపనిషత్తు

– డా. అంబడిపూడి వేంకట రాధేశ్యామ్

**ఉపోద్ఘాతము :**

అవ్యక్తనృసింహోపనిషత్తు అనే నామాంతరము కలిగిన ఈ అవ్యక్తోపనిషత్తు **"వేదానాం సామవేదోస్మి"** అనే భగవద్వాక్యమును అనుసరించి వేదములలోకెల్ల ప్రఖ్యాతమైన సామవేదానికి సంబంధించినది. అష్టోత్తరశత ఉపనిషత్తులలో అరవై ఎనిమిదవది ఈ ఉపనిషత్తు.

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుఃశ్రోత్రమథో
బలమింద్రియాణిచ సర్వాణి । సర్వం బ్రహ్మోపనిషదమ్ । మాహం
బ్రహ్మ నిరాకుర్యామ్ । మామా బ్రహ్మనిరాకరోదనిరాకరణ
మస్త్వనిరాకరణం మేస్తు । తదాత్మని నిరతే య ఉపనిషత్సుధర్మాస్తే
మయి సంతు తేమయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

నా అవయవములన్నియును– వాక్కు, ప్రాణము, కన్నులు, చెవులు మరియు శక్తియు, అన్ని ఇంద్రియములు కూడా పుష్టిగా ఉండుగాక! ఇవన్నియు ఉపనిషత్తుల ద్వారా ప్రతిపాద్యమైన పరమాత్మ స్వరూపమే. నేను బ్రహ్మను నిరాకరించకుందును గాక! పరమాత్మ నన్ను నిరాకరించకుండు గాక! నాలో అభిన్న భావముతో ఉందును గాక! నాలో అభేద భావముతో ఉందును గాక! అట్టి బ్రహ్మ అభిన్నమైన ఆత్మస్వరూపములో నిరంతరము రమించెడి నాలో ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు ఉండుగాక! ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములు శమించును గాక! అని ఈ ఉపనిషత్తు యొక్క శాంతి పాఠమునకు అర్థము.

శ్లో ॥ స్వాజ్ఞానాసురరాడ్గ్రాసస్వజ్ఞాననరకేసరీ ।
ప్రతియోగివినిర్ముక్తం బ్రహ్మమాత్రం కరోతు మాం ॥

అనే మంగళాచరణ శ్లోకములో అజ్ఞానమనే అసురుడిని సంహరించి ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించే పరబ్రహ్మ స్వరూపునిగా శ్రీమన్నృసింహుడు కీర్తించబడుచున్నాడు.

**ఉపనిషత్ప్రతిపాద్య విషయము**

సృష్టికి పూర్వము జ్యోతి స్వరూపమైన అనాది అనంతమైన రూపరహితమైన పరిమాణాది రహితమైన జ్ఞానరూపమైన పరబ్రహ్మము ఉండెను అని సృష్టికి పూర్వ స్థితిని ఆవిష్కరించటముతో ఈ ఉపనిషత్తు లోని మొదటిఖండ ప్రారంభమగుచున్నది. అటు పిమ్మట ఆ పరమతత్త్వము రక్తరూపముగా మరియు హరితరూపముగా విడువడి వృద్ధిచెందినది. అప్పుడు పరమేష్ఠీ ఉద్భవించినాడు. అతడు తన కర్తవ్య జిజ్ఞాసతో ఉండగా ఒక దివ్యవాక్కు తపస్సుచేత పరమాత్మను తెలుసుకొనమని తెలిపెను.

అటు పిమ్మట ఆ పరమేష్ఠీ సకల మంత్రములకు చూడామణి అయిన అనుష్టుప్ఛందోబద్ధమైన ఋక్కును దర్శించాడు. ఆ ఋక్కులోనే పరబ్రహ్మ ప్రతిష్ఠితమై ఉన్నది. పరమేష్ఠీ ఆ ఋక్కుని అనవరతము జపించగా అనంత కాంతులతో ప్రకాశించుచున్నటువంటి, లక్ష్మీచేత ఆశ్రయించుకొనబడినటువంటి నృసింహస్వామి సాక్షాత్కరించెను. ఆ నృసింహుని గూర్చి పరమేష్ఠీ తన కర్తవ్యమును ఉపదేశించమని కోరగా చరాచరాత్మకమైన సృష్టిని చేయుటకు ధ్యానయజ్ఞమును చేయవలసినదిగా ఆదేశించినాడు. అటుపై ధ్యానయజ్ఞమహిమచేత పరమేష్ఠికి సృష్టి కార్యము నెరవేర్చుటకు కావలసిన సర్వజ్ఞత్వాదులు సిద్ధించెను.

అలా సిద్ధించిన సర్వజ్ఞత్వాదుల చేత పరమేష్ఠీ లోకత్రయాది సృష్టి, వసురుద్రాదిత్య సృష్టి అదేవిధముగా అహోరాత్రసృష్టి, అదేవిధముగా మంత్రములకు

కవచములుగా ఉంది మంత్రరక్షణ చేసే వైదికఛందస్సుల సృష్టి చేసెను. ఆ ఛందోవిజ్ఞానము పొందినవానికి ప్రతిష్ఠారూపమగు ఫలము కలుగునని ఉపదేశించబడినది. అటు పై పరమేష్ఠీ లోకసంరక్షణకు ఆధారమైన ధర్మాచారణ చేయుటకు ప్రజాసంపద ముఖ్యమని తలచి ప్రజాసృష్టి కొరకు స్త్రీపురుష మిథనసృష్టి చేసెను. అటు పిమ్మట సృష్టి చేయబడిన లోకాలకు అధిపతిగా ఇంద్రుడిని నియమించి అతనికి లోకాధిపత్యము అనుగ్రహించిన విధానము ఈ ఉపనిషత్తులోని ఇంద్రాఖ్యాయికలో వర్ణించబడినది.

ఈ ఉపనిషత్తుని ధ్యానించే వారికి సమస్త వేదాధ్యయనఫలము, సర్వక్రత్వనుష్ఠాన ఫలము చింతితఫలసిద్ధి మొదలగు ఫలములుకలుగునని ఉపదేశించటముతో ఈ ఉపనిషత్తు ముగుస్తున్నది.

స్వస్తి

# అవ్యక్తోపనిషత్ (అవ్యక్తనృసింహోపనిషత్) (సామవేదీయా)

శ్లో. స్వాజ్ఞానాసురరాడ్గ్రాసస్వజ్ఞాననరకేసరీ ।
ప్రతియోగివినిర్ముక్తం బ్రహ్మమాత్రం కరోతు మాం ॥

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం బ్రహ్మోపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణ మస్త్వనిరాకరణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ అవ్యక్తోపనిషత్ ప్రారంభః**

**సృష్టేః పురా నిర్విశేషబ్రహ్మస్థితిః**

హరిః ఓం। పురా కిలేదం న కించన్నాసీన్న ద్యౌర్నాంతరిక్షం న పృథివీ కేవలం జ్యోతీరూపమనాద్యనంతమనణ్వస్థూలరూపమరూపం రూపవదవిజ్ఞేయం జ్ఞానరూపమానందమయమాసీత్ ।

**పరమేష్ఠిప్రాదుర్భావః**

తదనన్యత్తద్ద్వేధాభూద్ధరితమేకం రక్తమపరం ।
తత్ర యద్రక్తం తత్పుంసో రూపమభూత్ । యద్ధరితం తన్మాయాయాః ।
తౌ సమగచ్ఛతః । తయోర్వీర్యమేవమనందత్ । తదవర్ధత ।
తదండమభూద్ధైమం । తత్పరిణమమానమభూత్ । తతః పరమేష్ఠీ వ్యజాయత ।

### పరమేష్ఠినః స్వకృత్యజిజ్ఞాసా

సోఽభిజిజ్ఞాసత కిం మే కులం కిం మే
కృత్యమితి। తం హ వాగదృశ్యమానాభ్యువాచ భోభో ప్రజాపతే
త్వమవ్యక్తాదుత్పన్నోఽసి వ్యక్తం తే కృత్యమితి। కిమవ్యక్తం
యస్మాదహమాసిషం। కిం తద్వ్యక్తం యన్మే కృత్యమితి ।
సాబ్రవీదవిజ్ఞేయం హి తత్సౌమ్య తేజః । యదవిజ్ఞేయం తదవ్యక్తం ।
తచ్చేత్ జ్ఞాస్యసి మావగచ్ఛేతి । స హోవాచ కైషా త్వం
బ్రహ్మవాగ్యదసి శంసాత్మానమితి । సా త్వబ్రవీత్తపసా మాం
విజిజ్ఞాసస్వేతి। సహస్రం స బ్రహ్మచర్యమధ్యువాసాధ్యువాస ॥ 1 ॥

## 2. ద్వితీయః ఖండః

### పరమేష్ఠినః ఆనుష్టుభీవిద్యాదర్శనం

అథాపశ్యదృచమానుష్టుభీం పరమాం విద్యాం
యస్యాంగాన్యన్యే మంత్రాః । యత్ర బ్రహ్మ ప్రతిష్ఠితం ।
విశ్వేదేవాః ప్రతిష్ఠితాః । యస్తాం న వేద కిమన్యైర్వేదైః కరిష్యతి ।

### ఆనుష్టుభీవిద్యయా నృసింహదర్శనం

తాం విదిత్వా స చ రక్తం జిజ్ఞాసయామాస ।
తామేవమనూచానాం గాయన్నాసిష్ట । సహస్రం సమా
ఆద్యంతనిహితోంకారేణ పదాన్యగాయత్ । సహస్ర
సమాస్తథైవాక్షరశః । తతోఽపశ్యజ్జ్యోతిర్మయం
శ్రియాలింగితం సుపర్ణరథం శేషఫణాచ్ఛాదితమౌలిం
మృగముఖం నరవపుషం శశిసూర్యహవ్యవాహనాత్మకనయనత్రయం ।

**నృసింహస్తుతిః**

తతః ప్రజాపతిః ప్రణిపపాత నమోనమ ఇతి । తథైవర్చాథ తమస్తౌత్ ।
ఉగ్రమిత్యాహ ఉగ్రః ఖలు వా ఏష మృగరూపత్వాత్ । వీరమిత్యాహ
వీరో వా ఏష వీర్యవత్త్వాత్ । మహావిష్ణుమిత్యాహ మహతాం వా అయం
మహాన్రోదసీ వ్యాప్య స్థితః జ్వలంతమిత్యాహ జ్వలన్నివ ఖల్వసావవస్థితః ।
సర్వతోముఖమిత్యాహ సర్వతః ఖల్వయం ముఖవాన్విశ్వరూపత్వాత్ ।
నృసింహమిత్యాహ యథా యజురేవైతత్ । భీషణమిత్యాహ భీషా వా
అస్మాదాదిత్య ఉదేతి భీతశ్చంద్రమా భీతో వాయుర్వాతి భీతోఽగ్నిర్దహతి
భీతః పర్జన్యో వర్షతి। భద్రమిత్యాహ భద్రః,ఖల్వయం శ్రియా జుష్టః ।
మృత్యోర్మృత్యుమిత్యాహ మృత్యోర్వా అయం
మృత్యురమృతత్వం ప్రజానామన్నాదానాం ।
నమామీత్యాహ యథా యజురేవైతత్ । అహమిత్యాహ యథా యజురేవైతత్ ॥ 2 ॥
**ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతేజసం ।**
**నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం ॥**

## 3. తృతీయ ఖండః

**వ్యక్తస్వరూపం**

అథ భగవాంస్తమబ్రవీత్ప్రజాపతే ప్రీతోఽహం కిం తవేప్సితం
తదాశంసేతి । స హోవాచ భగవన్నవ్యక్తాదుత్పన్నోఽస్మి
వ్యక్తం మమ కృత్యమితి పురాశ్రావి । తత్రావ్యక్తం భవానిత్యజ్ఞాయి
వ్యక్తం మే కథయేతి । వ్యక్తం వై విశ్వం చరాచరాత్మకం ।
యద్వ్యజ్యతే తద్వ్యక్తస్య వ్యక్తత్వమితి ।

**జగత్సృష్ట్యుపాయో ధ్యానయజ్ఞః**

స హోవాచ న శక్నోమి జగత్స్రష్టుముపాయం మే కథయేతి ।
తమువాచ పురుషః ప్రజాపతే శృణు
సృష్టేరుపాయం పరమం యం విదిత్వా సర్వం జ్ఞాస్యసి ।
సర్వత్ర శక్ష్యసి సర్వం కరిష్యసి । మయ్యగ్నౌ స్వాత్మానం
హవిర్ధ్యాయేత్తయైవానుష్టుభర్చా । ధ్యానయజ్ఞోఽయమేవ ।

**ధ్యానయజ్ఞమహిమా**

ఏతద్వై మహోపనిషద్దేవానాం గుహ్యం । న హ వా ఏతస్య సామ్నా
నర్చా న యజుషార్థో ను విద్యతే । య ఇమా వేద స సర్వాన్కామానవాప్య
సర్వాంల్లోకాంజిత్వా మామేవాభ్యుపైతి న స పునరావర్తతే య ఏవం వేదేతి ॥

## 4. చతుర్థః ఖండః

**ధ్యానయజ్ఞేన పరమేష్ఠినః సర్వజ్ఞత్వాదిలాభః**

ప్రజాపతిస్తం యజ్ఞాయం వసీయాంసమాత్మానం మన్యమానో
మనోయజ్ఞేనేజే । సప్రణవయా తయైవర్చా హవిర్ధ్యాత్వాత్మాన
మాత్మన్యగ్నౌ జుహుయాత్ । సర్వమజానాత్సర్వత్రాశకత్సర్వమకరోత్ ।

**అన్యస్యాపి ధ్యానయజ్ఞేన సర్వజ్ఞత్వాదిలాభః**

య ఏవం విద్వానిమం ధ్యానయజ్ఞమనుతిష్ఠేత్స సర్వజ్ఞోఽనంతశక్తిః
సర్వకర్తా భవతి । స సర్వాన్ ల్లోకాంజిత్వా బ్రహ్మ పరం ప్రాప్నోతి ॥

## 5. పంచమః ఖండః

**లోకత్రయాదిసృష్టిః**

అథ ప్రజాపతిర్లోకాన్సిసృక్షమాణస్తస్యా ఏవ విద్యాయా యాని

త్రింశదక్షరాణి తేభ్యస్త్రీన్ లోకాన్ । అథ ద్వే ద్వే అక్షరే
తాభ్యాముభయతో దధార । తస్యా ఏవర్చో ద్వాత్రింశద్భిరక్షరై
స్తాందేవాన్నిర్మమే । సర్వైరేవ స ఇంద్రోఽభవత్ । తస్మాదింద్రో
దేవానామధికోఽభవత్ । య ఏవం వేద సమానానామధికో భవేత్ ।

### వసురుద్రాదిత్యసృష్టిః

తస్యా ఏకాదశభిః పాదైరేకాదశ రుద్రాన్నిర్మమే । తస్యా
ఏకాదశభిరేకాదశాదిత్యాన్నిర్మమే । సర్వైరేవ స విష్ణురభవత్ ।
తస్మాద్విష్ణురాదిత్యానామధికోఽభవత్ । య ఏవం వేద సమానానామధికో
భవేత్ । స చతుర్భిశ్చతుర్భిరక్షరైరష్టౌ వసూనజనయత్ ।
స తస్యా ఆద్యైర్ద్వాదశభిరక్షరైర్బ్రాహ్మణమజనయత్ ।
దశభిర్దశభిర్విట్క్షత్రే । తస్మాద్బ్రాహ్మణో ముఖ్యో భవతి ।
ఏవం తన్ముఖ్యో భవతి య ఏవం వేద ।
తూష్ణీం శూద్రమజనయత్తస్మాచ్ఛూద్రో నిర్విద్యోఽభవత్ ।

### అహోరాత్రసృష్టిః

న వేదం ఇవా న నక్తమాసీదవ్యావృతం ।
స ప్రజాపతిరానుష్టుభాభ్యామర్ధర్చాభ్యామహోరాత్రావకల్పయత్ ।

### వేదఛందస్సృష్టిః

తతో వ్యైచ్ఛత్ వ్యేవాస్మా ఉచ్ఛతి । అథో తమ ఏవాపహతే ।
ఋగ్వేదమస్యా ఆద్యాత్పాదాదకల్పయత్ । యజుర్ద్వితీయాత్ ।
సామ తృతీయాత్ । అథర్వాంగిరసశ్చతుర్థాత్ యదష్టాక్షరపదా
తేన గాయత్రీ । యదేకాదశపదా తేన త్రిష్టుప్ ।
యచ్చతుష్పదా తేన జగతీ యద్ద్వాత్రింశదక్షరా తేనానుష్టుప్ ।

స వా ఏవ సర్వాణి ఛందాంసి । య ఇమాం సర్వాణి ఛందాంసి వేద ।
సర్వం జగదానుష్టుభ ఏవోత్పన్నమనుష్టుభిప్రతిష్ఠితం ప్రతితిష్ఠతి యశ్చైవం వేద ॥

## 6. షష్ఠః ఖండః

### స్త్రీపురుషమిథునసృష్టిః

అథ యదా ప్రజాః సృష్టా న జాయంతే ప్రజాపతిః కథం న్విమాః ప్రజాః సృజేయమితి చింతయన్నుగ్రమితీమామృచం గాతుముపాక్రామత్ । తతః ప్రథమపాదాదుగ్రరూపో దేవః ప్రాదురభూత్ ఏకః శ్యామః పురతో రక్తః పినాకీ స్త్రీపుంసరూపస్తం విభజ్య స్త్రీషు తస్య స్త్రీరూపం పుంసి చ పురూపం వ్యధాత్ । ఉభాభ్యాసమాశాభ్యాం సర్వమాదిష్టః । తతః ప్రజాః ప్రజాయంతే । య ఏవం వేద ప్రజాపతేః సోఽపి త్ర్యంబక ఇమామృచముద్గాయ న్నుద్గథితజటాకలాపః ప్రత్య అగ్జ్యోతిష్యాత్మన్యేవ రంతారమితి ।

### ఇంద్రాఖ్యాయికా

ఇంద్రో వై కిల దేవానామనుజావర ఆసీత్ । తం ప్రజాపతిరబ్రవీద్గచ్ఛ దేవానామధిపతిర్భవేతి । సోఽగచ్ఛత్ । తం దేవా ఊచురనుజావరోఽసి త్వమస్మాకం కుతస్త్వాధిపత్యమితి । స ప్రజాపతిమభ్యేత్యోవాచైవం దేవా ఊచురనుజావరస్య కుతస్తవాధిపత్యమితి । తం ప్రజాపతిరింద్రం త్రికలశైరమృతపూర్ణైరానుష్టుభాభిమంత్రితైరభిషిచ్య తం సుదర్శనేన దక్షిణతో రరక్ష పాంచజన్యేన వామతో ద్వయేనైవ సురక్షితోఽభవత్ । రౌక్మే ఫలకే సూర్యవర్చసి మంత్రమానుష్టుభం విన్యస్య తదస్య కంఠే ప్రత్యముంచత్ । తతః సుదుర్నిరీక్ష్యోఽభవత్ । తస్మై విద్యామానుష్టుభీం ప్రాదాత్ । తతో దేవాస్తమాధిపత్యాయానుమేనిరే ।

స స్వరాడభూత్ । య ఏవం వేద స్వరాడ్ భవేత్ । సోఽమన్యత పృథివీమపి కథమపాం జయేయమితి । స ప్రజాపతిముపాధావత్ । తస్మాత్ప్రజాపతిః కమఠాకారమింద్రనాగభుజగేంద్రాధారం భద్రాసనం ప్రాదాత్ । స పృథివీమభ్యజయత్ । తతః స ఉభయోర్లోకయోరధిపతిరభూత్। య ఏవం వేదోభయోర్లోకయోరధిపతిర్భవతి।స పృథివీం జయతి ।

### పరమాత్మప్రతిష్ఠాసాధనం

యో వా అప్రతిష్ఠితం శిథిలం భ్రాతృవేభ్యో
వసీయాన్భవతి యశ్చైవం వేద యశ్చైవం వేద ॥

## 7. సప్తమః ఖండః

### ఏతద్విద్యాఽధ్యయనఫలం

య ఇమాం విద్యామధీతే స సర్వాన్వేదానధీతే । స సర్వైః క్రతుభిర్యజతే । స సర్వతీర్థేషు స్నాతి । స మహాపాతకోపపాతకైః ప్రముచ్యతే । స బ్రహ్మవర్చసం మహదాప్నుయాత్ । ఆబ్రహ్మణః పూర్వానాకల్పాఽశ్చోత్తరాంశ్చ వంశాన్పునీతే । నైనమపస్మారాదయో రోగా ఆదిధేయుః । సయక్షాః సప్రేతపిశాచా అప్యేనం స్పృష్ట్వా దృష్ట్వా శ్రుత్వా వా పాపినః పుణ్యాన్ లోకానవాప్నుయుః । చింతితమాత్రాదస్య సర్వేఽర్థాః సిద్ధ్యేయుః । పితరమివైనం సర్వే మన్యంతే । రాజానశ్చాస్యాదేశకారిణో భవంతి । న చాచార్యవ్యతిరిక్తం శ్రేయాంసం దృష్ట్వా నమస్కుర్యాత్ । న చాస్మాదుపావరోహేత్ । జీవన్ముక్తశ్చ భవతి । దేహాంతే తమసః పరం

ధామ ప్రాప్నుయాత్ । యత్ర విరాణ్ నృసింహోఽవభాసతే తత్ర ఖలూపాసతే । తత్స్వరూపధ్యానపరా మునయ ఆకల్పాంతే తస్మిన్నేవాత్మని లీయంతే । న చ పునరావర్తంతే ।

**ఏతద్విద్యాసంప్రదానవిధిః**

న చేమాం విద్యామశ్రద్ధధానాయ బ్రూయాన్నాసూయావతే
నానూచానాయ నావిష్ణుభక్తాయ నానృతినే నాతపసే నాదాంతాయ
నాశాంతాయ నాదీక్షితాయ నాధర్మశీలాయ న హింసకాయ నాబ్రహ్మచారిణ

**॥ ఇత్యోషోపనిషత్ ॥**

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో
బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం బ్రహ్మోపనిషదం మాహం
బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణ
మస్త్వనిరాకరణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే
మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యవ్యక్తోపనిషత్సమాప్తః**